# స్త్రీ పురాణం

(దీర్ఘ కవిత)



ఆరుద్ర

# స్త్రీ పురాణం

రచన

**ఆరుద్ర**

**స్త్రీ శక్తి ప్రచురణలు**
304, శ్రీ సాయి అపార్ట్‌మెంట్స్, ఆస్మాన్‌ఘడ్,
న్యూమలక్‌పేట, హైదరాబాద్-500 036.
ఫోన్ : 91-040-24162885

స్త్రీ పురాణం
© కె. రామలక్ష్మి

తొలి ముద్రణ : 2011

వెల : రు. **100/-**

ప్రతులకు :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
విజ్ఞాన్‌భవన్, బ్యాంక్‌స్ట్రీట్
హైదరాబాద్ - 500001.

ముఖచిత్రంలోని :
స్త్రీమూర్తి : లక్ష్మాగౌడ్ చిత్రం
లోపలి చిత్రాలు : నర్సిం
(ఇండియా టుడే వారి సౌజన్యంతో)
నేపథ్యచిత్రం : 'పేరడైజ్ లాస్ట్' 1898 నాటి ముద్రణ.

డి.టి.పి. : అనురాధా రఘురామ్. ఆర్ (9441186831)

ప్రింటర్స్ :
గాయత్రి గ్రాఫిక్ పాయింట్, హైదరాబాదు-500044.

# స్త్రీ పురాణం గురించి

శ్రీ ఆరుద్ర – ఈ కావ్యం స్త్రీ పురాణం. ఇది స్త్రీల పురాణం కాదు. ఈకాలపు స్త్రీల పురాణం కాదు. ఆదిమకాలం నాటినుండీ సాగిన, సాగుతున్న సమాజంలో స్త్రీజాతి ఉనికిని వెనక్కి చూస్తున్న కావ్యం. మానవ పరిణామశాస్త్రం గురించి – అందులో మనదేశములో ఆదినుంచీ కాలక్రమాన స్త్రీ పురుషుల మధ్య జరిగిన పరిణామగాథను వివరంగా సుస్పష్టంగా రాయాలని, ఎన్నేళ్లనుంచో ఆరుద్ర పథకం ప్రకారం రాస్తూ వస్తున్నారు. అదీ పనులమధ్య, సమగ్ర ఆంధ్రసాహిత్య రచన సాగిస్తూ, ఇతర వ్యాపకాలలో తలమునకలై వుంటూనే సుదీర్ఘ కవితా చరిత్రగా యీ స్త్రీ పురాణం రాస్తూ వచ్చారు. ఇది అంత త్వరగా పూర్తి అయ్యేది కాదు కూడా.

ఈ స్త్రీ పురాణం అసలు “మనిషీ – ఆడమనిషీ” పేరుతో సాగుతూ వస్తున్న కావ్యం. ఇంకా తొలివంతు కూడా అవలేదు. అందుకే దీన్ని కొద్దికొద్దిగా ప్రచురిస్తూ రావాలనీ ఆరుద్ర అనుకోలేదు.

తెలుగులో చాలాకాలంగా దీర్ఘ కావ్యాలు అట్టే రావడం లేదనే విమర్శ వినిపిస్తున్నది. అందువల్ల ఆరుద్ర రచిస్తున్న ఆధునిక మహాకావ్యం ‘మనిషి – ఆడమనిషి’ తొలి భాగాలను ‘స్త్రీ పురాణం’ పేర ఇండియా టుడే వార్షిక సాహిత్య సంచికలో వేయాలని అడిగారు.

ఉధృతంగా స్త్రీవాదం ఉద్యమరూపం దాల్చి ఒకరి రచనలపై ఒకరు, స్త్రీ కవుల మీద పురుష కవులు పరితలు కూడా కావ్యదాడులు జరుపుతున్న నేపథ్యంలో – ఇది అచ్చువేయడానికివ్వడం – నాకూ సమంజసమే అనిపించింది. ఎందుకంటే – ఎంతసేపూ ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుని పోరాడడం – ఇటు సాహిత్యపరంగానూ అటు విషయ పరిజ్ఞానం పరంగానూ – ఏమీ ఉపయోగం లేదు. అసలు – స్త్రీ పురుష చరిత్ర నొకసారి వెనక్కి తిరిగి చూసుకుంటూ – ఎవరిది తప్పని కాదు! ఎవరెంత ఒకరికొకరు సహకరించుకున్నారు? ఎవరు ఎవరి అణచివేతకో ఆవేదనలకో కారణభూతులయ్యారు అన్న చారిత్రక పౌరాణిక సాంఘిక మానవ పరిణామం కూడా యీ సమస్యకి – అదే ఎవరు ఎవరికంటె ఎక్కువ తక్కువ అన్న వాద ప్రతివాదాలకి కారణం కదా – అదికూడా ఒకసారి రివైండ్ చేసి చూసుకుంటూ పరిస్థితులని ఆకళింపు చేసుకోవడం, అర్థం చేసుకోవడానికి కావలసిన జరిగిన చరిత్రను తెలుసుకోవడం కూడా మంచిదే కదా. ఇదే జరుగుతోంది ఆరుద్ర స్త్రీ పురాణం – ఈ భాగంలో.

విశ్వజనీనత విస్తరిస్తున్న నేటిరోజుల్లో – మన ప్రాచీన గాథలను కూడా ఒకసారి జ్ఞాపకం చేసుకోవడం మన వాదనలకి బలం చేకూర్చడం కదా. మన సంస్కృతే గొప్పది. మనమే నాగరికులం అనుకోవడం సమంజసం కానేకాదు. నేటికీ ఇటువంటి అభిప్రాయం చాలామందిలో వుంది. "మేమే" అన్నదే ప్రపంచ జాతులన్నిటా వున్న పెద్ద సమస్య. నిజానికి మానవజాతి పరిణామదృష్ట్యా యీ స్త్రీ పురుష సంబంధాలు మనం విశ్లేషించుకోవాలి. అందుకే ఈ స్త్రీ పురాణం,

ఏదో కాలపు లోతుల్లో జొరబడి టేపును రివైండ్ చేసి వింటూ వుంటే చిత్రవిచిత్రమైన వాస్తవికతలు మనని నివ్వెరపరుస్తాయి.

ఈ స్త్రీ పురాణం అసంపూర్ణం. కాని ఇంక ఇది యింతే. ఆరుద్ర పోయాక, అతని రచనలు ఒక్కొక్కటిగా ప్రచురించుతూ వస్తున్నాను అటువంటి వాటిలో మిగిలినది 'స్త్రీ పురాణం' 'Dance Traditions of Andhra' అన్న ఆంగ్ల రచన మాత్రమే ఉన్నాయి. ఈ రెంటినీ యీ సంవత్సరం పాఠకులకు అందించాలని నా సంకల్పం. పాఠకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

ఆరుద్ర ఈ మనిషీ – ఆడమనిషీ కావ్యాన్ని ఎపిక్ గాథగా రాయాలన్నది తెలుస్తూనే వుంది. మానవమాత్రుని జన్మరహస్యాన్ని ఆధారం చేసుకుని ఏమీ లేని – శూన్యం నుంచి – అతని పరిణతినీ అతని ఒంటరితనాన్నీ ఆ సుందర లోకంలో తనకు తోడు కోరుకోవడంతో ప్రారంభించి – ఆడదాని సృష్టికి అంకురార్పణ చేసి – వారి చెలిమి కలిమి ఆహ్లాదంతో నిండిన జీవితాన్ని ఎలా తారుమారు చేసుకున్నదీ సూచించారు. ఇక ఆడ–మగ ఉత్పన్నమయ్యాక – మిగిలినదేముంది – కలహాల కాపురం – ఎడదిడ్డెం పెడదిడ్డెం సంవాదనలు, ఎత్తిపొడుపులు, హేళనలు దాటి ఎదిగిన జీవితాల లోతుపాతులు – అందులోని పాత్రల ఆవేశకావేశాలు అన్నీ, జ్ఞాన అజ్ఞానాలూ అన్నీ అన్నీ సవివరంగా రాస్తూ వచ్చారు. ఇది ఇంకా సాగవలసిన గాథ… అందుకే దీన్ని కొంచెం కొంచెంగానేనా ప్రచురించలేదు. '95 ఇండియా టుడే వారి సాహిత్య వార్షిక సంచికను తలపెట్టి ఆరుద్రను అడగడం జరిగింది. కొత్తగా రాసే ప్రసక్తీ లేదు.

అతనంత ఒత్తిడిలో ఉన్నాడు. అప్పుడు రాస్తూన్న ఈ ఎపిక్ మాట వచ్చింది. ఇదొక అనంతమైన ధారావాహిక కావ్యం. బహుశా యీ ఆధునికయుగం దాకా సాగేదే.

స్త్రీ పురాణంలోని బొమ్మలు, శ్రీ నర్సిం, ముఖచిత్రం ప్రముఖ చిత్రకారులు శ్రీ లక్ష్మా గౌడ్ గారిది. వీటిని ఈ గ్రంథంలో ప్రచురించు కునేందుకు అనుమతి ఇచ్చిన ఇండియా టుడే వారికి నా హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు తెలియజెప్పుకుంటున్నాను. నేపథ్య చిత్రం 'పేరడైజ్ లాస్ట్' 1898 ముద్రణ నుంచి తీసుకున్నాను.

**కె. రామలక్ష్మి**

# స్త్రీ పురాణం

*నేను పతాకాన్ని నేను మస్తిష్కాన్ని*
*అవధులు లేని ఆకాశాన్ని ప్రకాశాన్ని*
*పరిమితులు విధించుకున్న ప్రపంచకాన్ని నికుంచకాన్ని*
*నేను కేతనాన్ని నేను చేతనాన్ని*

*జీవినవుదామని సంకల్పించుకున్న ప్రథమక్షణాన్ని*
*వేవిధాల విభజించుకుంటున్న తొలి ఏకకణాన్ని*
*సనాతన జలచరాన్ని పురాతన ఉభయచరాన్ని*
*ప్రాచీన ఖేచరాన్ని మొట్టమొదటి భూచరాన్ని*

*ఆదిమ స్తన్యజీవిని అద్యతన వన్యజీవిని*
*నన్ను నేను లాలించుకున్నాను నాకు నేను పాలిచ్చుకున్నాను*
*తల్లినై, తనయుడనై ఎల్లలు దాటి విస్తరించాను*
*ప్రేయసినై ప్రియుడనై శ్రేయస్సును ప్రస్తరించాను*

*నాటి నుంచి నేటిదాకా ఎదుగుతున్న ప్రాణిని*
*మాటకూ మనసుకూ కనబడని ప్రాణాన్ని*

కాలాన్ని కాలమూలాన్ని కాలాగ్నిని నేనే
కల్పాల రచయితను, కల్పసూత్రాల జనయితను

జీవి సర్వదా ఒక ద్వంద్వ సమాసం
కుడియెడమల గొడవల ఆవాసం
ఆడదనం నాలో గూడుకట్టుకొని ఉంది
తెగనీల్గే మగటిమి తానే జగజెట్టి నంటుంది

ఈనిన నా ఆడరూపాలు కోటానుకోట్లు
ఎత్తిన నా పురుషావతారాలు ఎనభై లక్షలు
ప్రతి మనిషీ ఇంకొక మనిషికి అనుకృతి
ప్రతిరోజూ మునుపటి రోజుకు ప్రతిధ్వని

భాషలు వేరైనా ఘోష ఒక్కటే
యోషలు ఎవరైనా శోష ఒక్కటే
ఆశయాలన్నీ మూసలో పోసినవే
ఆశలన్నీ మాసినవే మరియాదా గుప్పిట మూసినవే

బూతులోంచి పుట్టినా బూతుకు తెరచాటు
నీతులు మారుతున్నా పాతదే దాటరాని గీటు
పాతమాట పవిత్రం కొత్తదానిపై లవిత్రం
కోరికలపై కోతలు చేతలకు సెన్సారు

ప్రతి స్వప్నం తనకు తాను కార్బను కాపీ
ప్రతి సెక్సుఫిక్సూ జిరాక్సు ఫాక్సు
కాలం అనంత వింతదారం స్పేసుమాత్రం పిడికెడు
స్త్రీయగుండె ఆ గుండెలో ఇమడనంటోంది అండదండల ఆడమిండ

అణచని నా ఆడగొంతు
వినడం ఇక నీ వంతు
వినిపిస్తా విను విను విను
విననన్నా ఆగబోను



తోడులేక నీడలేక
ఏ ఒకడూ బ్రతకలేడు
తనలో సగమై దాగిన
తన్వంగిని వెదకలేడు

గుండెల కుంపటి సెగపై
వండిన ప్రతి ఆశ్వాసం
కోర్కెల కూర్కుల నివురున
కుమిలే ఘన ఇతిహాసం

ఆరంభమాయె అలజడి జడి
ఆపలేదు ఏ ఛత్రం
ఆ విశ్వాసపు నిశ్వాసం
ఘర్ఘర నిర్భర గాత్రం

తిరగతోడు గతమంతా
మరల వ్రాయి మన చరిత్ర
ఆదికావ్య బీజాలను
అధ్యయనం చేయి మొదట

పొట్టకూటి కొరకు కరకు
బోయ కొట్టెనొక పెంటిని
మాజీ బోయాచర్యకు
సాక్షి చేసె తన కంటిని

దాక్షిణ్యంతో దృశ్యం
వీక్షించిన మృదు మనస్వి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Stree+Puranam**

* * *